# GOVERNMENT DEGREE COLLEGE

**JAMMALAMADUGU - 516 434**

AFFILIATED TO YOGI VEMANA UNIVERSITY.

*Accredited by NAAC with " C++ " Grade*

**Dr.G.Chandra Sekhar** M.Sc.,M.Phil.,Ph.D

Principal

9398438169, 9440419368, 08560 - 200065

College Website : www. gdcjammalamadugu.ac.in
JKC E-mail: jammalamadugu.jkc@gmail.com


**5.1.4:** ***The institution adopts the following for redressal of student grievances including sexual harassment and ragging cases***

1. **Implementation of guidelines of statutory/regulatory bodies**
2. **Organisation wide awareness and undertakings on policies with zero tolerance**
3. **Mechanisms for submission of online/offline students' grievances**
4. **Timely redressal of the grievances through appropriate committees**

## Grievances raised by the Students and resolved by the staff committees

ఆంధ్రప్రభ

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అష్టకష్టాలు

### గుక్కెడు నీళ్ల కోసం ఇబ్బందులు..మొరాయించిన సీలింగ్ ఫ్యాన్లు..

### ఎవరూ పట్టించుకోని వైనం



తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు

**జమ్మలమడుగు, మే 1 (ప్రభ న్యూస్):** జమ్మలమడుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, ఓ పక్క ఎండ వేడిమికి తట్టుకోలేక విలవిలాడుతున్నారు విద్యార్థులు. త్రాగడానికి కూడా నీటి సౌకర్యం, ఉన్నప్పటికీ పరీక్ష గదుల సమీపంలో వాటర్ క్యాన్లు ఏర్పాటు చేయకపోవడంతో, త్రాగునీరు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఓపక్క సీలింగ్ ఫ్యాన్లు మొరాయించినా కూడా ఎవరు, పట్టించుకోక పోవడం తో, ఫ్యాన్లు లేక ఒక్కపాత తోనే విద్యార్థులు పరీక్షగదులలో పరీక్షలు రాస్తున్నారు.ప్రస్తుతం జమ్మలమడుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో, ఫస్ట్ ఇయర్ సెకండ్ ఇయర్, కు సంబంధించి, సెమ్ -2 సేమ్-4 దాదాపు 200 మందికి పైగా విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు పరీక్షలు నిర్వహించారు. అయితే విద్యార్థుల పట్ల కళాశాల పనితీరు నిర్లక్ష్యంగా కళ్ళకు కట్టినట్లు కనబడుతుంది, ఓ పక్క విపరీతమైన ఎండలతో విద్యార్థులు, అల్లాడుతుంటే పరీక్ష గదులల సమీపంలో నీటి సౌకర్యం ఏర్పాటు చేయకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నట్లు తెలుపుతున్నారు. పరీక్షగదులలో సీలింగ్ ఫ్యాన్లు మొరాయించి ఉక్కపోతతో పరీక్షలు అలానే రాస్తూ ఇబ్బందులు పడుతున్నట్లు వాపోతున్నారు. దీనిపైన సంబంధిత అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోపోగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటూ విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ చంద్రశేఖర్‌ను వివరణ కోరగా, విద్యార్థులకు నీటి సౌకర్యం ఏర్పాటు చేస్తామని, మురాయించిన ఫ్యాన్లు కూడా రిపేరు చేయించి విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చేస్తామన్నారు.

ఆంధ్రప్రభ
Estd. 1938
www.prabhanews.com
Journalism first!

ON HD

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణం పిచ్చి మొక్కలతో దర్శనం



పిచ్చి మొక్కలతో కళాశాల ప్రాంగణం

**జమ్మలమడుగు జూలై 23 (ప్రభన్యూస్):** జమ్మలమడుగులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానం కళాశాల ఎదురుగా అపరిశుభ్రంగా పిచ్చి మొక్కలతో దర్శనం ఇస్తోంది, కళాశాల యాజమాన్యం నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారింది, ఈ కళాశాల ప్రాంగణంలో, కంప చెట్లు, పిచ్చి మొక్కలతో ప్రాంగణంలో విద్యార్థులు ఆడుకోవడానికి కూడా వీళ్లు లేకుండా పోయిందని తెలుపుతున్నారు. ఇప్పటికైనా కళాశాల యాజమాన్యం కంప చెట్లు పిచ్చి మొక్కలను తొలగించి ప్రాంగణం శుభ్రంగా ఉంచాలని విద్యార్థులు తెలుపుతున్నారు.

# అడ్మిషన్లలో ఆన్‌లైన్ అయోమయం

**ఆన్‌లైన్ పనిచేయకపోవడంతో ఇబ్బందులు**
**డిగ్రీలోనూ గందరగోళం**

**జమ్మలమడుగు జూలై 9 (ప్రభ న్యూస్):** విద్యాశాఖలో అడ్మిషన్ల గందరగోళం కొనసాగుతోంది, డిగ్రీ కోర్సుల కౌన్సిలింగ్ పై అస్పష్టత నెలకొంది, షెడ్యూల్ ప్రకారం అడ్మిషన్లు జరుగుతాయా లేదా అన్నదానిపై స్పష్టత లేకపోవడంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. ఆన్లైన్ పనిచేయకపోవడంతో అటు అధ్యాపకులు ఇటు విద్యార్థులకు తలనొప్పిగా మారింది, నూతన విద్యా సంవత్సరం అడ్మిషన్ల ఆన్లైన్ పనిచేయకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నట్లు తెలుపుతున్నారు. డిగ్రీ కోర్సులకౌన్సిలింగ్ లోను ఇంజనీరింగ్ తరహాలో గంధరగోళం కొనసాగుతుంది, అనుమతులకు సంబంధించిన ఫీజులను గత ఎడాది కాలేజీలు చెల్లించాయి. ఈనెల 15 వరకు ఏపిసిటిఈ కి దరఖాస్తు చేసుకున్న గడువు ఉంది కానీ ఈలోపే తొలి విడత కాన్ఫిడెన్స్ చేసేలా షెడ్యూలు



జమ్మలమడుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాల

జారీ చేశారు. తొలి విడుదల అనుమతులు పొందిన కాలేజీల వరకు కౌన్సిలింగ్ నిర్వహించాలని తాజాగా ఉన్నత విద్యా మండలి అధికారులు నిర్ణయించినట్లు తెలిసింది, ఈనెల 15 వరకు ఏపిసిటిఈ కి దరఖాస్తు చేసుకున్న గడువు ఉంది కానీ, ఈలోపే తొలి విడత కాన్ఫిడెన్స్ చేసేలా షెడ్యూలు జారీ చేశారు. తొలి విడుదల అనుమతులు పొందిన కాలేజీల వరకు కౌన్సి

లింగ్ నిర్వహించాలని తాజాగా ఉన్నత విద్యా మ
రులు నిర్ణయించినట్లు తెలిసింది, ఈనెల 15 వరకు
కి దరఖాస్తు చేసుకున్న గడువు ఉంది కానీ ఈలోపే తొలి విడత కాన్ఫిడెన్స్ చేసేలా షెడ్యూలు జారీ చేశారు. తొలి విడుదల అనుమతులు పొందిన కాలేజీల వరకు కౌన్సిలింగ్ నిర్వహించాలని తాజాగా ఉన్నత విద్యా మండలి అధికారులు నిర్ణయించినట్లు తెలిసింది. మరోవైపు ఈ ఏడాది డిగ్రీ అడ్మిషన్లు దరఖాస్తు చేసుకునే విధానాన్ని సంక్లిష్టంగా మార్చారు, అలాగే ఫీజు చెల్లించే సమయంలో యూపీఐ ద్వారా ఆప్షన్ లేకుండా చేశారు. విద్యార్థి చిరునామా విషయంలోనూ వెబ్సైట్ తప్పులు చూపిస్తోంది కారణాలతో విద్యార్థుల దరఖాస్తులు కూడా తగ్గిపోయినట్లు తెలుస్తోంది. జమ్మలమడుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇదే తంతు కొనసాగుతుంది. అడ్మిషన్ల ఆన్లైన్ పనిచేయకపోవడంతో విద్యార్థులు వెను తిరుగుతున్నారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం పూర్తి చేసుకున్న విద్యార్థులు డిగ్రీ లో చేరాలంటే ఆన్లైన్ డేటా హాల్ టికెట్ హాల్ టికెట్ నెంబర్ నమోదు చేసినప్పటికీ, డేటా మొత్తం చేరినా కూడా అడ్మిషన్ ఆన్లైన్ పనిచేయ కపోవడంతో, విద్యార్థులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.